తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి

ఆదివారం 08 డిసెంబర్ 2024

పేజీలు : 08




Follow :

## ఉదయ సముద్రం ప్రాజెక్టును ప్రారంభించిన ముఖ్యమంత్రి :రేవంత్ రెడ్డి

### ఈ ప్రాజెక్టు ద్వారా లక్ష ఎకరాలకు నిర్వహించడమే లక్ష్యం





**నార్కట్ పల్లి డిసెంబర్ 07 (జనంసాక్షి)**

నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలము బ్రాహ్మణ వెల్లంల గ్రామంలో లక్ష ఎకరాలకు సాగునీరు అందించే ఉదయ సముద్రం లిఫ్ట్ ఇరిగేషన్ పైలాన్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శనివారం ఆవిష్కరించారు.అనంతరం ఆయన బ్రాహ్మణ వెల్లేముల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో పూజలు చేశారు.674.67 కోట్ల రూపాయల అంచనాతో చేపట్టిన ఈ ప్రాజెక్టు లో భాగంగా ఇప్పటివరకు 469 కోట్లు ఖర్చయ్యాయి.ఈ పథకం కింద దాదాపు అన్ని ప్రధాన పనులు పూర్తయ్యాయి,కాగా బ్యాలెన్సింగ్ నెట్ వర్క్ పనులు మాత్రం పెండింగ్ లో ఉన్నాయి.ఈ పనుల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టి మొదటి విడతలో బ్రాహ్మణ వెళ్లెముల ద్వారా 50 వేల ఎకరాల కు సాగు నీరు అందించనున్నారు నల్గొండ జిల్లా లోని నార్కట్ పల్లి, నల్గొండ, చిట్యాల, మునుగోడు, రామన్నపేట, కట్టంగూరు, శాలి గౌరారం మండలాలలోని లక్ష ఎకరాలు సాగవుతుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, నల్గొండ, భువనగిరి ఎం పి లు కుందూర్ జయవీర్ రెడ్డి,చామల కిరణ్ కుమార్ రెడ్డి,ఎం ఎల్ ఎలు వేముల వీరేశం,రాజగోపాల్ రెడ్డి,బాలు నాయక్, బీర్ల ఐలయ్య,మందుల శామ్యూల్,నేతి విధ్యా సాగర్, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్,జిల్లా ప్రాజక్టుల ఈ ఎన్ సి అజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాలు

- మహిళలు స్వయం శక్తితో ఎదగాలి
- స్వయం ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం
- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు





బూర్గంపహాడ్ డిసెంబర్ 07 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని తాళ్ల గొమ్మూరు రైతు వేదికలో మహిళ శక్తి సంబరాల కార్యక్రమంలో శనివారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మహిళలు స్వయం శక్తితో ఎదగాలని, ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.6, 77కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కులను తహశీల్దార్ ముజాహిద్, ఐకేపీ ఏపీఎం తో కలిసి వారికి అందజేశారు. అనంతరం 30 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అదేవిధంగా కొత్తగా సంఘాలు ఏర్పాటు చేసుకున్న సభ్యులకు బ్యాంకు పాస్ పుస్తకాలు కూడా అందజేశారు. మహిళా శక్తి పథకం కింద 15 మంది లబ్దిదారులకు పెరటి కోళ్ల పెంపకం యూనిట్లను అండజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీవో జమలా రెడ్డి, మాజీ సొసైటీ అధ్యక్షులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, చల్లా వెంకటనారాయణ, నా కైపు లక్ష్మి నారాయణరెడ్డి, బాదం నాగిరెడ్డి, బాదం రమేష్ రెడ్డి, బెల్లం కొండ వాసుదేవరావు, మోహనరెడ్డి, ఇంగువ రమేష్, మహబూబాఖాన్, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.



## యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ 2 వ యూనిట్ ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి..

మిర్యాలగూడ, డిసెంబర్ 7 ( జనం సాక్షి)

నల్లగొండ జిల్లా, దామరచర్ల మండలం వీర్ల పాలెం వద్దనున్న యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ లోని 2 వ యూనిట్ ను రాష్ట్ర ముఖ్య మంత్రి ఏ.రేవంత్ రెడ్డి శనివారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ విద్యుత్ ప్లాంటును జాతికి అంకితం చేస్తున్నట్టు ఆయన ప్రకటించారు. కాగా వై టి పి ఎస్ 2 వ యూనిట్ ప్రారంభించేందుకు అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు. శనివారం సాయంత్రం 4.20 గంటలకు హెలికాప్టర్ ద్వారా వై టి పి ఎస్ చేరుకున్న సి ఎం ప్రత్యేక కాన్వాయ్ ద్వారా పవర్ ప్లాంట్ పైలాన్ చేరుకొని ఆవిష్కరించి యూనిట్ 2 ద్వారా విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించి 800 మెగా వాట్ల విద్యుత్ ను గ్రిడ్ కు అనుసంధానం చేశారు. తిరిగి కాన్వాయ్ ద్వారా హెలిప్యాడ్ కు చేరుకొని 5 గంటలకు హెలికాప్టర్ ద్వారా నల్గొండకు వెళ్లిపోయారు. పవర్ ప్లాంట్ లో 40 నిమిషాలు గడిపి ప్లాంట్ కు సంబంధించి అన్ని విషయాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్య మంత్రి వెంట , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్రెడ్డి, మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి, జైవీర్ రెడ్డి, టీఎస్పీడీసీఎల్ డైరెక్టర్ కర్నాటి వరుణ్ రెడ్డి, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ , సీఈ సమ్మయ్య, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

## జనం సాక్షి ఎఫెక్ట్

### బెల్ట్ షాపులు పోయి..సారా కొట్టు వచ్చే శీర్షికకు

### ఎక్సైజ్ పోలీసుల తనిఖీలు.. 70 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

### గ్రామాలలో నాటు సార తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవు

### నాంపల్లి ఎక్సైజ్ సీఐ సైదులు





జనంసాక్షి

బెల్టు షాపులు పోయి..
సారా కొట్టు వచ్చే..

మర్రిగూడ, డిసెంబర్ 7,( జనంసాక్షి) :

ఎక్సైజ్ పోలీసుల తనిఖీలు..70 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం, మర్రిగూడ మండలంలోని అజిలాపురం, సరంపేట తండాలో ఎక్సైజ్ శాఖ నాటు సారా తయారీ స్థావరాలపై దాడులు చేశారు, ఈ దాడుల్లో 70 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. డిసెంబర్ 6న బెల్ట్ షాపులు పోయి సారా కొట్టు వచ్చే అనే శీర్షిక జనం సాక్షిలో కథనం వెలువడింది, దీనికి అధికారులు స్పందించి గ్రామాలలో దాడులు నిర్వహించినందుకు ధన్యవాదాలు, ఈ సందర్భంగా ఎక్సైజ్ నాంపల్లి సిఐ సైదులు మాట్లాడుతూ గ్రామాలలో అక్రమంగా సారా తయారు చేస్తే బైండోవర్ చేసి కఠినంగా కేసులు బుక్ చేస్తామని తెలిపారు, ఈ కార్యక్రమంలో చండూర్ ఎక్సైజ్ స్టేషన్ ఇంచార్జ్ సీఐ కుర్మా నాయుడు, నాంపల్లి ఎక్సైజ్ సిబ్బంది నాగరాజు, అశోక్ కుమార్, జానీ , నాగేశ్వరరావు, పాల్గొన్నారు



## పాఠశాల వద్ద ఇదేం చెత్త...?

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛత వైపు పరుగులు తీస్తూ ఉంటే దేవరకొండ పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఖిల్లా బజార్ వద్ద మాత్రం అపరిశుభ్రత రాజ్యమేలుతుంది. చెత్త కుప్ప పేరుకుపోయి ఉండడంతో విద్యార్థులు సతమతమవుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు వెంటనే స్పందించి చెత్తను తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

జనంసాక్షి @ దేవరకొండ

# ఏం అభివృద్ధి చేశారని ప్రజా పాలన విజయోత్సవాలు చేస్తున్నారు..

తుంగతుర్తి డిసెంబర్ 7 (జనం సాక్షి)
ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చక అట్టి హామీలను నెరవేర్చాలని ప్రశ్నిస్తే అరెస్టులు తప్ప అభివృద్ధి ఏం సాధించారని ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుతున్నారని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ. ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. మహిళలకు 2500 రూపాయలు కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం. పెన్షన్ల పెంపు. నిరుద్యోగ భృతి. రైతు భీమా లాంటి వి ఏమైందని అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగడం లేదని ప్రజలను దగా చేసే కార్యక్రమం నడుస్తుంది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం కాలంగా ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీ పూర్తిగా నెరవేర్చలేదని.. ప్రజలు హామీల విషయం లో నిలదీయకుండా ఉండేందుకే విజయోత్సవాలు జరుపుతున్నారని.. ప్రభుత్వం మీద ప్రజలు తీవ్ర అసంతృప్తితో తో ఉన్నారని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు.నిరద్యోగ భృతి విద్యార్థులకు స్కాలర్ షిప్పులు ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గురుకులాల్లో విద్యార్థుల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందన్నారు ఫుడ్ పాయిజన్ వల్ల విద్యార్థులు అస్వస్తకు గురై ఆసుపత్రులో చేరడం. కొంతమంది పిల్లలు చనిపోవడం లాంటి పరిస్థితులను ప్రజలు ప్రశ్నిచకుండా ఉండేందుకు. ప్రజలను మభ్య పెట్టేందుకు విజయోత్సవాలపేరుతో కాలయాపన చేస్తుంది. అని అన్నారు. తుంగతుర్తి నియోజక వర్గకేంద్రం లో గత ప్రభుత్వం వందపడకల ఆసుపత్రి మంజూరి చేస్తే నిర్మాణ పనులు ఆపివేసినందుకు విజయోత్సవాలు చేసుకుంటు న్నారా అని అన్నారు.గత ప్రభుత్వం లో మంజూరి ఇచ్చిన అభివృద్ధి పనులను చేయటం లేదని అన్నారు ప్రజలను వంచిస్తూ మరోసారి అన్నివర్గాలను మోసం చేసి స్థానిక సంస్థల



ఎన్నికల్లో లబ్ధిపొందాలనే రాజకీయ ఎత్తుగడలతో కాంగ్రెస్ ప్రభుత్వం విజయోత్సవాలు నిర్వహిస్తుంది అని అన్నారు తెలంగాణ తల్లి విగ్రహం మార్పు చేయడం.. తెలంగాణ గీతాన్ని మార్చడం.. ప్రతి పక్ష పార్టీ నాయకుల మీద కక్ష సాధింపు చర్యలు. అక్రమ అరెస్టులు.. ఇవేనా మీ ఏడాది పాలన విజయాలు అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు గుండాగానిరాములు గౌడ్ తునికి సాయిలు. మండల నాయకులు గుడిపాటి వీరయ్య. కడారి దాసు. ఉప్పుల నాగమల్లు. సుధాకర్. గోపగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం:గడ్డం పురుషోత్తంరెడ్డి

మాడ్గులపల్లి, నవంబర్ 7 (జనంసాక్షి):
తెలంగాణలోఏడాదికాలంలోనే ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నేరవేర్చి, సవాళ్లను అధిగమిస్తూ సువర్ణపాలన అందించేందుకు ముందడుగు వేస్తుందని యువజన కాంగ్రెస్ నాయకుడు గడ్డంపురుషోత్తం రెడ్డి, మాజీ జెడ్పిటిసి పుల్లంల సైదులు అన్నారు.శనివారం స్థానికంగా మాట్లాడుతూ తెలంగాణలో అధికారం చేపట్టి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా నల్లగొండలో నిర్వహించిన బహిరంగ సభకు మాడ్గులపల్లి మండలం నుంచి వందలాది వాహనాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులుకార్యకర్తలు అభిమానులను పెద్దఎత్తున తరలించడం జరిగిందన్నారు. చరిత్రలో నిలిచిపోయే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనదైన మార్కు పాలనను అందిస్తున్నర న్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎంతమాత్రం బాగా లేకున్నప్పటికీ ఉన్నతమైన లక్ష్యాల సాధనకు ప్రతినిత్యం ఎన్నో సమస్యలను మరిన్నో సవాళ్లను అధిగమిస్తూ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన అందించేందుకు ముఖ్యమంత్రితో పాటు మంత్రులు కాంగ్రెస్ పార్టీనాయకులు ప్రతినిత్యం పరితపిస్తున్నరన్నారు. ఒకవైపు అమలులో ఉన్నటువంటి పథకాలను కొనసాగిస్తూనే కొత్త పథకాలను అమలు చేస్తున్నారని తొలి ఏడాదిలోనే రేవంత్ రెడ్డి ప్రజల దృష్టిలో ఉత్తమ సీఎంగా నిలిచారని రేవంత్ ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణల కారణంగా కొన్ని పథకాల అమలు విషయంలో కొంత ఆలస్యం అవుతుందే,



తప్ప ఇచ్చిన హామీలన్నీ దశలవారీగా అమలు చేస్తూ వస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నాటికి 76,577 కోట్లు అప్పు ఉండగా అది డిసెంబర్ 2023 నాటికి 6, 71, 757 కోట్లకు చేరిందని దీనివల్ల ప్రతినెలా సుమారు 7500 కోట్లు అప్పులకు వడ్డీగా చెల్లించాల్సి వస్తుందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలను ఆపకుండా కొనసాగిస్తుందని,. వ్యవసాయ రంగంలో మార్పులు చేస్తూ రైతు సంక్షేమానికి భరోసాగా నిలిచేందుకు వ్యవసాయ కమిషన్ సైతం తొలిసారిగా ఏర్పాటు చేశారని నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను వినడమే కాక పరిష్కరించే దిశగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. మహాలక్ష్మి పథకం అమలులో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ హామీని అమలు చేసి చూపించారని రాష్ట్రంలో 107.26 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం సద్వినియోగం చేసుకున్నారని ఇదే పథకం కింద 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తున్నారని రాష్ట్రవ్యాప్తంగా 46 లక్షల పైచిలుకు కుటుంబాలు ఈ పథకంతో లబ్ధి పొందుతున్నారన్నారు.తొలి ఏడాదిలోనే అన్ని రంగాలలో రేవంత్ రెడ్డి సర్కార్ ప్రగతిని సాధించిందనిరాబోయే నాలుగు సంవత్సరాలలో మరెన్నో విజయాలు సాధించి తెలంగాణను అన్ని రంగాలలో అగ్రగామి గా ప్రపంచ పటంలో నిలుపుతారని ఆశ భావం వ్యక్తంచేశారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్ట,గ్రామశాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న ,నాయకులు అగ్రూరి నరేష్, నాగిరెడ్డి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షణ అభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి..

## పీఆర్టీయు జిల్లా నాయకులు గుడిపాటి కోటయ్య..

మిర్యాలగూడ, డిసెంబర్ 7 (జనం సాక్షి)
తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర శిక్ష అభియాన్ లో పనిచేస్తున్న కేజీబీవీ ఉపాధ్యాయులు మరియు ఎమ్మార్సీ సిబ్బందిని రెగ్యులర్ చేయాలని తెలంగాణ పీఆర్టీయు జిల్లా సీనియర్ నాయకులు గుడిపాటి కోటయ్య కోరారు. మండలంలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు పట్టణంలోని ఎమ్ఆర్సీలో చేస్తున్న దీక్షకు శనివారం నాడు సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎస్ఎస్ఎలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసును రెగ్యులర్ చేయాలని, ఆరోగ్యశ్రీని వర్తింపజేయాలని,సీఎం గతంలో ఇచ్చిన హామీ నిలబెట్టుకొవాలని, గత 12 సంవత్సరాలుగా చాలీచాలని వేతనంతో జీవనం గడుపుతున్నారని, హైకోర్టు ఉత్తర్వు ప్రకారం సమాన పనికి సమాన వేతనం కల్పించి,ఎస్ఎస్ఎ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. మిర్యాలగూడ అర్బన్ అధ్యక్షులు రాంరెడ్డి మాట్లాడుతూ, విద్యాభివృద్ధికి అనేక విధాలుగా కృషి చేస్తున్న ఎస్ఎస్ఎ సిబ్బందినీ సీఎం ఇచ్చిన హామీ మేరకు రెగ్యులర్ చేసి వారికి మినిమమ్ టైం స్కేల్ ను వర్తింప చేయాలని కోరుతూ, తమ రాష్ట్ర సంఘంతో మాట్లాడి సమస్య పరిస్కారంలో సంఘము పూర్తి మద్దతు ఇచ్చుటకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఆర్టీయు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి,రాష్ట్ర,మండల కార్యవర్గ సభ్యులు నాగలత, అభిబా, అలీ, అంజయ్య, సురేందర్, సీఆర్పీలు, ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...





# పట్టుదలతో చదివి ఒకేసారి మూడు ప్రభుత్వ ఉద్యోగాలు

## పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న నేరేడుచర్ల మండల కేంద్రంనకు చెందిన గుండు శ్వేత



నేరేడుచర్ల, డిసెంబర్ 07( జనంసాక్షి ):
ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఒక్క ప్రభుత్వ ఉద్యోగం సాధించడమే గగనమైపోతున్న తరుణంలో ఒకేసారి మూడు ప్రభుత్వ ఉన్నత ఉద్యోగాలు సాధించి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు నేరేడుచర్ల మండల కేంద్రానికి చెందిన గుండు శ్వేత.ఇటీవల టీఎస్పీఎస్సీ విడుదల చేసిన జూనియర్ లెక్చరర్ ఫలితాలలో హిందీ భాష జూనియర్ లెక్చరర్ గా ఉద్యోగం సాధించారు. ప్రస్తుతం ఈమె మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, రంగారెడ్డి జిల్లా షాబాద్ లో పిజిటి హిందీ అధ్యాపకురాలుగా విధులు నిర్వహిస్తున్నారు.ఇంతకు ముందు ఈమె టీజీటీగా కూడా ఎంపికయ్యారు.మండల కేంద్రానికి చెందిన గుండు.శ్రీహరి, సౌభాగ్యమ్మ దంపతుల ద్వితీయ సంతానమైన ఈమె ఒకటి నుండి ఆరవ తరగతి వరకు క్రాంతి స్కూల్లో, పదవ తరగతి వరకు శ్రీవాణి పాఠశాల యందు విద్యనభ్యసించి, అనంతరము డిగ్రీ, హిందీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తల్లిదండ్రుల సహకారంతో పాటు భర్త నరేష్,మరియు ప్రభుత్వ ఉద్యోగులైన అక్కా,బావల సలహాలు సూచనలతో తను ఈ విజయాన్ని సాధించానన్నారు.పలువురు ఆమెకు శుభాకాంక్షలు,తమ అభినందనలు తెలిపారు.

# ఎఫ్.పి.టి ఇండియా కంపెనీ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరికరాలు బహుకరణ




పి.ఏ.పల్లి/గుడిపల్లి,డిసెంబర్ 7 ( జనంసాక్షి ):
ఉమ్మడి పి.ఏ.పల్లి మండలంలోని గుడిపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అభ్యున్నతి కోసం ఎస్ పి టి ఇండియా కంపెనీ ఆధ్వర్యంలో సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పరికరాలు బహుకరించారు.ఈ కార్యక్రమం పాఠశాలలోని విద్యార్థుల విద్య మరియు వినోద అవసరాలను మెరుగుపరచడమే లక్ష్యంగా కంపెనీ పెట్టుకుంది.విద్యార్థులకు అవసరమైన శుభ్రమైన తాగునీరు అందుబాటులో ఉండేందుకు వాటర్ ప్యూరిఫైయర్ మరియు నిత్యావసరాలైన నోటుబుక్స్, జ్యామెట్రీ బాక్సులు,పెన్సిల్స్ వంటి స్టేషనరీ వస్తువులు వాలీబాల్,టెన్నికాయిట్స్,క్రికెట్ కిట్లవంటి క్రీడా సామగ్రి, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ పి టి కంపెనీ తరఫున సుంకర రఘురాం,కంపెనీ మేనేజర్ దేవకి రవికుమార్,పాఠశాల గెజిటెడ్ హెడ్ మాస్టర్ సముద్రాల శ్రీనయ్య, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు సి.హెచ్.వెంకటయ్య,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.శ్రీనివాస్ మరియు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎఫ్.పి.టి భారత ప్రతినిధి రఘురాం మాట్లాడుతూ మా కంపెనీ విద్యార్థుల భవిష్యత్తుకై విద్య మెరుగైన భవిష్యత్తుకు పునాది అని నమ్ముతున్నాము.విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి మేము సహకరించటం ద్వారా,సమాజంపై సానుకూల ప్రభావాన్ని కలిగించాలనే లక్ష్యాన్ని కలిగి ఉన్నాము. విరాళంగా అందించిన వస్తువులు విద్యార్థుల అభ్యాసం మరియు సంక్షేమం మెరుగుపడేందుకు సహాయపడతాయని,ఉత్తమ విద్యా వాతావరణాన్ని ఏర్పరచుతాయని వారు ఆశిస్తున్నారు.ఈ సందర్భంగా ఎఫ్.పి.టి కంపెనీకి విద్యార్థులు,ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

# పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యులు అయి భావి తరాలకు ప్రకృతిని అందించాలి

## మండల విద్యాశాఖ అధికారి బిట్టు శ్రీనివాస్

**మర్రిగూడ, డిసెంబర్ 7, (జనంసాక్షి)**
పర్యావరణ పరిరక్షణ లో భాగస్వామ్యులు అయి భావి తరాలకు ప్రకృతిని అందించాలి మండల విద్యాశాఖ అధికారి బిట్టు శ్రీనివాస్ అన్నారు, మర్రిగూడ మండలంల కేంద్రంలో జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో స్కూల్ ఎర్త్ క్లబ్ - యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం లో భాగంగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ మరియు తెలంగాణ ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో యంగ్ ఎర్త్ లీడర్ ప్రోగ్రాం లో భాగంగా పాఠశాల ఎర్త్ క్లబ్ గా ఎన్నుకొని కమిటీలు వేయడం జరిగింది. ఈ కమిటీలు పర్యావరణ పరిరక్షణ లో భాగం గా పిల్లలు అందరు భాగస్వామ్యులు అయి భావి తరాలకు ప్రకృతినిఅందించాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని పర్యావరణంలో భాగంగా భూమాతను కాపాడాల్సిన బాధ్యత మన అందరిదీ అని విద్యాశాఖ అధికారి బిట్టు శ్రీనివాస్ అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ మనం మట్టి,గాలి, నీరు, కలుషితం కాకుండా చూడాలని అవి లేకపోతే మానవుని మనుగడ లేదని మొక్కల రక్షణ, మొక్కలు పెంచే విధానం, ఔషధ మొక్కల ఉపయోగం పై అవగాహణ కల్పించారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళా శ్రీనివాస్ ప్రతి పిల్లవానికి ప్లాస్టిక్ నివారణ, మొక్కల రక్షణ, నీటి నిల్వ చేయడం వంటి పలు అంశాలను పిల్లలకు అవగాహన కల్పించి పుడమి నాయకులను ఎన్నుకున్నారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ మామిడి శంకర్ మరియు పాలడుగు నగేష్ పాఠశాల సీనియర్ ఉపాధ్యాయురాలు రేణుక, ఫిజికల్ డైరెక్టర్ డి . వేదవతి, పి.కృష్ణయ్య ,ఎన్ .శోభ ,కృష్ణవేణి పుష్పలత, ఎండి. హుస్సేన్ మృణాళిని, ఎం నీలిమ, కే కృష్ణారెడ్డి, నాగేశ్వరరావు, మాస బాలరాజు మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.






# ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలి

**-సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్**

హుజూర్ నగర్ రూరల్, డిసెంబర్ 07 (జనంసాక్షి):
ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసన బోయిన హుస్సేన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో అమరవీరుల స్మారక భవనంలో పిన్నపరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో వారు మాట్లాడారు. మొబైల్ యాప్ ద్వారా సర్వే చేసి ఇండ్లు లేని వారికి ఇండ్లు ఇస్తానని చెప్పడం జరిగిందని తక్షణమే ఇండ్ల సర్వే చేయించి ఇల్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో తంగెళ్ల వెంకట చంద్ర, నూకల లక్ష్మీ నరసమ్మ, షేక్ ఖాసిం, మాదూరి నరసింహ చారి, సిద్దిల వెంకటయ్య, చందాలబిక్షం, నెట్టే వెంకటేశ్వర్లు, బండి గోపి, ఆవులసైదులు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ కళాకారుడు దొంతగాని సత్యనారాయణకు సన్మానం



హుజూర్ నగర్, డిసెంబర్ 07 (జనంసాక్షి):
హుజూర్ నగర్ రంగస్థల సంక్షేమ సంఘం అధ్యక్షులు సీనియర్ కళాకారులు దొంతగాని సత్యనారాయణ ను శనివారం పాన్ ఇండియా సాంస్కృతి సంస్థ వారు అద్దంకి రాజావారి ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికతో పాటు సన్మాన పత్రాన్ని అందించారు. విజయవాడ హోటల్ ఐలాపురం కన్వెన్షన్ హాల్ నందు పాన్ ఇండియా సాంస్కృతి సంస్థ వారి ఆధ్వర్యంలో ప్రపంచ సామాజికవేత్తల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల్లోని ప్రముఖ కళాకారులను, సమాజసేవ కార్యకర్తలను, డాక్టర్లను, కార్మికులను ఘనంగా సత్కరించడం జరిగింది. శనివారం ఈ కార్యక్రమంలో రంగస్థలం దొంతగాని కళాబృందం ప్రదర్శించిన అద్భుతమైన నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. ప్రదర్శనను తిలకించిన ఆహుతులందరూ కళాకారులను ప్రశంసించారు. నృత్య ప్రదర్శనలు ప్రదర్శించిన కళాకారులు సిహెచ్ నాగయ్య, దొంతగాని మణిదీప్, దాసరి సుకన్య, బీరవోలు అఖిల, డాన్స్ మాస్టర్ వీరబాబులను శాలువాతో సత్కరించారు.



# జలాల్ పూర్ చెరువు కట్టమీద ప్రహరి నిర్మించాలి..

**గతంలోను అనేక ప్రమాదలు జరిగాయి**

**ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం విడాలి**

**సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్**

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 07(జనంసాక్షి):
జలాల్ పూర్ గ్రామంలోని చెరువు కట్టమీద ప్రహరి గోడ నిర్మించాలని, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజున తాహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు మాట్లాడుతూ.. భూదాన్ పోచంపల్లి నుండి కొత్తగూడెం వెళ్లే దారిలో ఎక్కడ కూడా రహదారి వెంట సూచిక బోర్డులను ఏర్పాటు చేయలేదని, చాలా మూలమలుపులు ఉన్నాయని అనేకసార్లు ప్రమాదాలు జరిగాయని, ఇప్పటికే చాలామంది ప్రాణాలు పోయాయని అన్నారు. గతంలో అనేక ప్రమాదాలు జరిగినా చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారే తప్ప ఎక్కడ కూడా సూచిక బోర్డులను ఏర్పాటు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జలాల్ పూర్ చెరువులో గతంలో కూడా రాత్రి సమయంలోనే వాహనాలు చెరువులో పడి కొద్ది మంది ప్రాణాలు కోల్పోయారని, కొంతమంది గాయాలపాలై బయటపడ్డారని అయినా కూడా అధికారులు కానీ, ప్రభుత్వం కానీ పట్టించుకోకుండా వదిలేయడం వల్ల నేడు చెరువులో పడి ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు, ప్రభుత్వం స్పందించి పోచంపల్లి నుండి కొత్తగూడెం వెళ్లే దారిలో మూలమలుపుల సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, అదేవిధంగా చెరువు కట్టమీద ప్రమాదాలకు గురి కాకుండా ప్రహరీని ఏర్పాటు చేయాలని చెరువు సమీపంలో వాహనాలు వేగంగా వెళ్లకుండా సూచిక బోర్డులతో పాటు స్పీడు బ్రేకర్లను కూడా ఏర్పాటు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కోడె బాల నరసింహ, బుగ్గ లక్ష్మయ్య, వద్దే పల్లి యాదగిరి, పొన్నముని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా పాలన విజయోత్సవ సభకు తరలిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

పి.ఏ.పల్లి,నవంబర్ 7 (జనంసాక్షి):
ఉమ్మడి పి.ఏ.పల్లి మండల వ్యాప్తంగా ప్రజా పాలన విజయోత్సవ సభకు నల్లగొండ జిల్లాకు కాంగ్రెస్లు శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.ప్రజా ప్రభుత్వం కొలువుదీరి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాల మైదానంలో జరగనున్న ప్రజా విజయోత్సవ సభకు ఉమ్మడి మండల వ్యాప్తంగా భారీగా కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు.ఆర్టీసీ బస్సులలో,కార్ల యందు తరలి వెళ్లారు.విజయోత్సవ సభకు తరలి వెళ్లిన వారిలో పి.ఏ.పల్లి మాజీ సర్పంచ్ పల్లె సత్యనారాయణ,కోపరేటివ్ సొసైటీ మాజీ వైస్ చైర్మన్ శిరసువాడ శ్రీనయ్య,ధర్మాపురం శ్రీనివాసులు,గణపురం వెంకటేశ్వర్లు, పొతెం సహదేవుడు,బొలిగొర్ల లింగయ్య,నారాయణ దాసు నాగేష్,మద్దిమడుగు నాగేష్,కూరాకుల వెంకటయ్య, పోతేం కృష్ణయ్య,చిట్టిమల్ల శేఖర్ తదితరులు ఉన్నారు.

# బదిలీపై వెళ్లిన బ్యాంకు సిబ్బంది చల్ల కృష్ణయ్య

**◆ పి.ఏ.పల్లి ఏపీజీవీబీ బ్యాంకులో ఏకధాటిగా 20 సంవత్సరాలు పని చేసిన కృష్ణయ్య ◆పదోన్నతి రావడం పట్ల గ్రామస్తుల అభినందన..**

పి.ఏ.పల్లి,నవంబర్ 7 (జనంసాక్షి):
పి.ఏ.పల్లి మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు యందు గత 20 సంవత్సరాలకు పైగా సిబ్బంది గా పనిచేస్తూ ఇటీవల పర్మనెంట్ అయ్యి పదోన్నతి పై బదిలీ పై వెళుతున్న చల్ల కృష్ణయ్యను బ్యాంకు సిబ్బంది,పి.ఏ.పల్లి గ్రామస్తులు ఘనంగా సన్మానించారు.ఇంతకాలం ప్రతి ఒక్కరికి ఓపికతో బ్యాంకు సేవలందించిన కృష్ణయ్యకు పదోన్నతి రావడం పట్ల గ్రామస్తులు అభినందించారు. ఇన్ని సంవత్సరాలు ఒకే బ్రాంచ్ యందు పనిచేసే బదిలీపై వెళ్లడంతో కృష్ణయ్య ఒకింత భావోద్వేగానికి గురయ్యారు. ఆయనను సన్మానించిన వారిలో బ్యాంకు మేనేజర్ ప్రదీప్ కుమార్,క్యాషియర్ మధు,ఫీల్డ్ ఆఫీసర్లు నవీన్ కుమార్,ఉదయ్ కుమార్, గ్రామస్తులు బొల్లిగొర్ల కొండల్, సతీష్, రమేష్, సయ్యద్, ఆంజనేయులు,తదితరులు ఉన్నారు.





కొండమల్లేపల్లిలో ప్రజాప్రభుత్వం కొలువుదీరి ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా శనివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎన్జీ కాలేజీ మైదానంలో జరగనున్న ప్రజా విజయోత్సవ సభకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వచ్చిన సంధర్భంగా కాంగ్రెస్ పార్టీ కుటుంబ శ్రేణులతో కలిసి జెండా ఊపి బస్సులను ప్రారంభించి సభకు వెళ్లిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. వారితో పాటు నియోజక వర్గ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు జాప్యం, బిఆర్ఎస్ నిర్లక్ష్యమే..

సంస్థాన్ నారాయణపురం (జనంసాక్షి): ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును బి ఆర్ ఎస్ ప్రభుత్వం జాప్యం చేసిందని, సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి ఆరోపించారు. నిర్ణీత సమయంలోపు ఎస్ఎల్బీసీ, డిండి లిఫ్టులను పూర్తి చేసి ప్రారంభిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. శనివారం మునుగోడు నియోజకవర్గం లోని కొన్ని గ్రామాలకు కూడా నీరును అందించే బ్రాహ్మణ వెల్లాముల ప్రాజెక్టును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అదేవిధంగా ఎస్ఎల్బీసీలో రెండు టన్నెల్ ద్వారా నీటిని అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం ఆనందదాయకమైన విషయమని అన్నారు. రెండు మూడు సంవత్సరాల లోపే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని అన్నారు. డిండి లిఫ్టు డిపిఆర్ ను కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చిందని అన్నారు. మునుగోడు నియోజకవర్గం లోని కొన్ని గ్రామాలు బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ద్వారా లబ్ది పొందే జాబితా నుండి తొలగించారని వాటిని కూడా కలపాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవిస్తామని అన్నారు. డిసెంబర్ 26న సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నల్లగొండలో 50వేల మందితో బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని తెలిపారు. స్వతంత్ర పోరాటంలో కమ్యూనిస్టుల పాత్ర ఎనలేనిదని నిర్బంధాలు జైలు అనుభవించిన వారిలో కమ్యూనిస్టులు ముందుంటారని అన్నారు. ఇలాంటి చరిత్రలేని పార్టీ నాయకులు నేడు పూజలు కొడుతున్నారని దేశ నిర్మాణం భూ



పంపిణీలో కమ్యూనిస్టుల పాత్ర అమోఘమైందని గుర్తు చేశారు. సిపిఐ పార్టీ 100 సంవత్సరాల చరిత్రను తెలియజేసేందుకు డిసెంబర్ 30 నుండి సంవత్సరం పాటు కార్యక్రమాలు నిర్వహిస్తామని వీటికి సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ నాయకులు సురవరం సుధాకర్ రెడ్డిలు కూడా హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, అంజా చారి,కే.శ్రీనివాస్, బచ్చలగోని గాలయ్య, దుబ్బాక భాస్కర్,కలకొండ సంజీవ,పల్లె మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్, హయాంలోనే నల్లగొండజిల్లా అభివృద్ధి

**కాంగ్రెస్ ఏడాది పాలనలో చేసింది ఏమి లేదు**

**బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం**

**నిమ్మల నవీన్ రెడ్డి, పాలుట్ల. బాబయ్య**

మాడ్గులపల్, డిసెంబర్ 7 (జనంసాక్షి) ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నల్లగొండ పర్యటననేపథ్యంలోఎలాంటిఉద్రిక్తపరిస్థితులు నెలకుండా భద్రత చర్యలలో భాగంగాపోలీసులు మాడ్గులపల్లి మండల బిఆర్ఎస్ ముఖ్యనాయకుల ను ముందస్తుగా అరెస్ట్ చేసిపోలీస్ స్టేషన్ లో నిర్భందించారు. ఈ సందర్భంగా పోలీసుల నిర్భందంలో ఉన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి ,మండలపార్టీ అధ్యక్షుడు పాలుట్ల. బాబయ్య, మాజీఎంపిపిపోకల.శ్రీవిద్య రాజు,లు మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో నిర్మాణం పూర్తి చేసుకున్న నల్లగొండ మెడికల్ కళాశాల,యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం , బ్రాహ్మణ వెల్లంల ఎత్తిపోతల పథకాలను తామే పూర్తి చేసినట్లు గొప్పలు చెప్పడం తప్ప నల్లగొండ జిల్లాకు కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనలో అభివృద్ధి చేసింది ఏమీలేదని ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులు ప్రశ్నిస్తారనే భయంతోనే ప్రభుత్వం పోలీసులతో బిఆర్ఎస్ నాయకులను ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు చేయిస్తున్నారన్నారు. గత ఐదేళ్ల కాలంలో తెలంగాణజాతిపితకేసీఆర్ఆశీస్సులు మాజీ మంత్రివర్యులు జగదీశ్వర్ రెడ్డి సారథ్యంలో మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, చిరుమర్తి లింగయ్య, ఉపదిహేను వందల కోట్ల రూపాయలు తెచ్చి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. మెడికల్ కాలేజ్, ఐటీ టవర్ ఫ్లై ఓవర్ లు, పార్కుల సుందరీకరణ రోడ్లవిస్తరణ, తదితర అభివృద్ధి పనులు పూర్తిచేస్తే ముఖ్యమంత్రి ప్రారంభోత్సవాలు చేయడం సిగ్గు చేటన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసే తాటాకు చప్పుళ్లకు బిఆర్ఎస్ నాయకులు భయపడేదిలేదన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జిల్లాకు వస్తున్న సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి ద్వారా ప్రవేట్ పాఠశాలయాజమాన్యాలను భయపెడుతూ పాఠశాలలకు అనధికారికంగా సెలవులు ప్రకటించి జిల్లా రవాణా అధికారితో బెదిరింపులకు దిగి ప్రయివేటు పాఠశాలలకు చెందిన బస్సులను కాంగ్రెస్ పార్టీ సభకు జనాన్ని తరలించడానికి ఉపయోగించడం పూర్తిగా చట్టా వ్యతిరేకమన్నారు.అంత కాకుండా ఎంపీడీఓ, ఐకేపీ ఏపీఎంలు, పంచాయతీ కార్యదర్శులను బెదిరించి మహిళా సంఘాల మహిళలను ప్రభుత్వ పథకాలు పొందిన లబ్దిదారులను బలవంతంగా సభకు తీసుకెళ్లే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్, ప్రభుత్వం చేస్తున్న అరాచకాలు రాష్ట్ర ప్రజలందరు గమనిస్తూ సమయం కోసం వేచిచూస్తు న్నారన్నారు. కేసీఆర్ ప్రారంభించి పూర్తి చేసిననల్లగొండ మెడికల్,కళాశాల ,యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రారంభించి పూర్తి







చేయకుండా వదిలేసిన బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును పూర్తి చేసిన ఘనతకెసిఆర్, ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందన్నారు. దీన్నిఅభినందించాల్సింది పోయి కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానని ఉత్తర ప్రగల్భాలు పలుకుతున్న మతిలేనినీకు,నీ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు కర్రుకాల్చి వాతపెట్టి స్థానిక సంస్థల ఎన్నికలలోనే తగిన బుద్ది చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కందిమళ్ల.నరేందర్ రెడ్డి,మాజీ సర్పంచులు అలుగుబెల్లి గోవిందరెడ్డి, ఆగాఅబ్జాల్, వంకడోతు సుధాకర్,నాయకులు వెన్న శ్రవణ్ కుమార్ రెడ్డి, పుల్లెంల కొండల్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో ప్రజా రంజక అభివృద్ధి సంక్షేమ పథకాలు..

**గ్రామ గ్రామాన ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కళా సంస్కృతిక బృందం..**

తుంగతుర్తి డిసెంబర్ 7 (జనం సాక్షి) రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల ను తెలంగాణ సంస్కృతిక ఆధ్వర్యంలో కళాకారులు శనివారం నాడు మండల పరిధిలోని అన్నారం. కరివిరాల. కొత్తగూడెం. గ్రామాలలో తమ ఆట పాటల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నటువంటి ఆరు గ్యారెంటీలు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 500 కు గ్యాస్ సిలిండర్ రైతు భరోసా ఇందిరమ్మ ఇండ్లు స్కిల్ యూనివర్సిటీ రెసిడెన్షియల్ స్కూలు రైతుకు రెండు లక్షల రుణమాఫీ 200 యూనిట్ల ఉచిత కరెంటు యువతకు ఉద్యోగాలు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్స్ స్వయం సహాయక సంఘాలకు నిధులు గిరిజన శిక్షణ ఉపాధి కేంద్రాలు ఎన్నో రకాల అభివృద్ధి పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు ప్రవేశపెట్టినటువంటి పథకాలను తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు కళారూపాల ద్వారా సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం లో ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై కళా ప్రదర్శనలు ఈ కార్యక్రమంలో.గ్రామపంచాయతీ సెక్రటరీలు. రమేష్ . నాగరాజు. మాజీ సర్పంచ్. అనుక్. సాంస్కృతిక సారధి టీం లీడర్ ఈర్ల సైదులు. గడ్డం ఉదయ్. వెన్నెల నాగరాజు.పాలకుర్తి శ్రీకాంత్. దప్పు శంకర్. పాక ఉపేందర్. మేడిపల్లి వేణు. మద్దిరాల మంజుల. సిరిపొంగి రాధ. మల్లెపాక శిరీష . అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు గ్రామపంచాయతీ సిబ్బంది మూడుగ్రామల ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# స్థల ధాతకు ఘన సన్మానం..

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 07 (జనంసాక్షి): భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని ముక్తాపూర్ లో స్వర్గీయ కొంగరి భాస్కర్ విగ్రహం ఏర్పాటుకు స్థలం దాతగా కొండమడుగు ఇస్తరి సహకరించినందుకు శుక్రవారం రోజున బిజెపి టౌన్ ప్రధాన కార్యదర్శి గోలనకొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘన సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుట్టపాక చందన్, ఉడుగు అజయ్, రుద్ర భాను ప్రకాష్, గోలకొండ లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా హనుమాన్ గాయత్రి మహా యజ్ఞం

పి.ఏ.పల్లి/గుడిపల్లి,డిసెంబర్ 7 ఉమ్మడి పి.ఏ.పల్లి మండలంలోని చిల్కమర్రి గ్రామంలో శ్రీ హనుమాన్ గాయత్రి మహా యజ్ఞాన్ని ఘనంగా నిర్వహించారు. మద్దిమడుగు పీఠాధిపతి జయరాం గురుస్వామి ఆధ్వర్యంలో ఆంజనేయస్వామికి అభిషేకం,మహా పడిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని ప్రతి ఒక్కరు పాటించాలని,హిందువులపై జరుగుతున్న దాడులను ప్రతి ఒక్కరూ ఖండించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో రాయప్రోలు మురలి గురుస్వామి,శివయ్య చారి గురుస్వామి,రమేష్ గురుస్వామి,బత్తుల పరమేష్ గురుస్వామి,కేతావత్ మూన,కొర్ర బాలకృష్ణ,ఆదాసు రమేష్,ఆంజనేయ స్వాములు,గ్రామస్తులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# టియస్ యుటిఎఫ్ జిల్లా మహాసభల పోస్టర్ విడుదల..

ఖమ్మం రూరల్, డిసెంబర్ 07(జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ఆరవ విద్యా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక జలగంనగర్ ఉన్నత పాఠశాల నందు విద్యా మహాసభల పోస్టర్లను ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శాంసన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు.. నవీన్ కుమార్, మహేష్,మాట్లాడుతూ ఈనెల 14, 15 తేదీలలో సత్తుపల్లి నందు జిల్లా ఆరవ విద్యా మహాసభలు ఘనంగా నిర్వహిస్తున్నామని, ముఖ్య అతిథులుగా వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వరరావు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి.నర్సిరెడ్డి, స్థానిక శాసనసభ సభ్యులు మట్టా. రాగమయి దయానంద్, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి.మహేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ. రవి, ఉపాధ్యక్షులు దుర్గాభవాని తదితరులు హాజరవుతారని




తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి- ఉపాధ్యాయుల కర్తవ్యాలు అనే అంశంపై ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి.నర్సిరెడ్డి ప్రసంగిస్తారని, ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలు- ఉద్యమాలు, అనే అంశంపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ.రవి ప్రసంగిస్తారని అన్నారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై మహాసభలను,సెమినార్ లను జయప్రదం చేయాలన్నారు.పోస్టర్ విడుదల చేసిన వారిలో వారితో పాటు ఎన్. శైలజ, ఎం. లక్ష్మి కుమారి,హెహెచ్.రంగమ్మ,.పర్మా,ఎండీ. షాబుద్దీన్, ఎం. ఆదిలక్ష్మి, బి. కవిత తదితరులు ఉన్నారు.

# మండలంలో ఆటోల బంద్ విజయవంతం..

- ప్రభుత్వం ఆటోవాలాల సమస్యలు పరిష్కరించాలి..





బూర్గంపహాడ్ డిసెంబర్ 07 (జనంసాక్షి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ఆటోల బందు విజయవంతం అయింది. తెలంగాణ ఆటో యూనియన్ జేఏసీ పిలుపుమేరకు బూర్గంపహాడ్ మండలంలో ఆటో యూనియన్లు మద్దతుగా ఆటోల బంద్ పాటించడంతో విజయవంతమైంది. మండలంలో బూర్గంపహాడ్, సారపాక, ఇరవెండి, లక్ష్మీపురం, మోరంపల్లిబంజర్ తదితర అడ్డాల యూనియన్ల బాధ్యులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్రీ బస్సులు అమలుచేయడంతో ఆటోవాలాలకు కిరాయిలు లేక, అప్పులు తెచ్చి కొనుగోలు చేసిన ఆటోలకు కిస్తీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని, కుటుంబాలు పోషించుకోలేని పరిస్థితి ఈ ప్రభుత్వంలో ఆటోవాలాకు ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆటోవాలాల సమస్యలు పరిష్కరించి న్యాయం చేసేలా ఆలోచించాలని, అన్నివిధాలుగా ఆటో డ్రైవర్లను ఆదుకోవాలని కోరారు. తెలంగాణ ఆటో యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో ఆటోవాలాల సమస్యలపై అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆటోల బంద్ కారణంగా మండలంలో ప్రయాణీకులు నానా అవస్థలు పడ్డారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆటో యూనియన్ అధ్యక్షులు సాదిక్ పాషా, శ్రీను, దాసరి సాంబ, మహంకాళి వెంకటేశ్వర్లు, పదాల నాగరాజు, వెంకన్న, పవన్, జాని, నర్సింహారావు, సయ్యద్ టిప్పు సుల్తాన్ తో పాటు ఆటో కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



# మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయి..

### తహశీల్దార్ ముజాహిద్

బూర్గంపహాడ్ డిసెంబర్ 07 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:- మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం చేస్తాయని, శారీరిక దేహధారుడ్యాన్ని పెంపొందిస్తాయని తహశీల్దార్ ముజాహిద్ అన్నారు. శనివారం ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన బూర్గంపహాడ్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో సీఎం కప్ కబడ్డీ పోటీలను మండల ప్రత్యేకాధికారి వెంకటేశ్వరరెడ్డి, ఎంపీడీవో జమలారెడ్డి, ఎంపీవో సునీల్ శర్మ తో కలిసి ప్రారంభించారు. అనంతరం తహశీల్దార్, ఎంపీడీవో, మండల ప్రత్యేకాధికారి కబడ్డీ ఆడి అక్కడున్న విద్యార్థులను ఆకట్టుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడాకారులు చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభ కనబర్చాలని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, క్రీడల్లో రాణించి పాఠశాల ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. క్రీడల సందర్భంగా ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకుని సత్తా చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల క్రీడాకారులు, పీఈటీలు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీపీ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు..

### మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు..



సంస్థాన్ నారాయణ పురం. (జనంసాక్షి): స్వర్గీయ మంచి కంటి జనార్ధన్ మాజీ ఎంపీపీ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు.ఆయన మృతదేహానికి నివాళులర్పిస్తూ, మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి సంతాపం, తెలిపారు.సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేస్తూ ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు గుర్తుచేస్తూ, నివాళులు అర్పించారు . అకాల మరణం చెందినందుకు చింతిస్తూ గాంధేయ మార్గములో కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తకు అండగా నిలబడి గిరిజనులు గిరిజనేతరులకు అండగా ఉండి ప్రజాసేవలో తమకంటూ ఒక ప్రత్యేకతను తెచ్చుకున్న గొప్ప కాంగ్రెస్ వాది. కాంగ్రెస్ పార్టీకి ఆయన చేసిన సేవలు గుర్తు చేసుకుంటూ అశ్రునివాలు అర్పిస్తున్నాము. ఆయన చేసిన సేవలు కాంగ్రెస్ కార్యకర్తలు ఎప్పుడూ మరువరని ఈ సందర్భంగా గుర్తు చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ, కార్యదర్శి ఏపూరి సతీష్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు సర్పంచ్ వంగూరు సత్తయ్య యాదవ్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ ఏర్పుల సుదర్శన్, తుంబాయి తండా మాజీ సర్పంచ్ జరుపుల కవిత జగన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, రాచకొండ రమేష్ బాబు, జక్కిడి మెగా రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ,చిలువేరు అంజయ్య,జక్కర్తి రాజు, బొమ్మరబోయిన రవికుమార్, అంతటి ఇస్తారు గౌడ్,, ఉప్పల రాజయ్య జక్కా నాగభూషణం శ్రీరాముల మైసయ్య కార్లపాటి వెంకటేశం గుప్తా యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు మెగావాత్ రెడ్డి నాయక్ మండల కార్యదర్శి ఉప్పల నాగరాజు యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కొండ నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సొంత గ్రామానికి ఒవృద్ధుడు రిఫ్రీజ్ బాక్స్ వితరణ

పెనుబల్లి, డిసెంబర్ 7(జనం సాక్షి) పెనుబల్లి మండలం గంగదేవిపాడు గ్రామానికి చెందిన ఈడుపుగంటి శ్రీరాములు తనసొంత గ్రామానికి రిప్రిజ్ బాక్స్ ను వితరణంగా అందించారు, శ్రీరాములు భార్య సామ్రాజ్యం ఇటీవల జ్వరంతో మృతి చెందారు,ఆమె గుర్తుగా శ్రీరాములు గ్రామ ప్రజలకు ఉపయోగపడాలని,సుమారు లక్ష రూపాయలు వెచ్చించి ప్రిజర్ బాక్స్ నుగ్రామానికి అందించానని అన్నారు,ఎవరు ఇబ్బంది పడకుండా ఉండాలని,అత్యవసరమైన సందర్భాలలో గ్రామస్థు లకు ఉపయోగపడాలని శ్రీరామలు అన్నారు, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం మానవత్వాన్ని చాటు కుంటుందని పంచాయితీ కార్యదర్శి కె, రమ్య కృష్ణ అన్నారు,ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ కనగాల సురేష్ బాబు,మాజీ ఉపసర్పంచ్ తీగల వెంకటేశ్వర్లు,బానోతు పంతులు,మాలోతు హాజీరాం, బానోతు భూమేశ్వరావు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు

### తాసిల్దార్ అద్దంకి నరేష్




పినపాక, డిసెంబర్ 07 (జనం సాక్షి): పినపాక మండలం పినపాక రెవిన్యూ గ్రామం గోపాలరావుపేట శివారులోని సర్వే నెంబర్ 128. విస్తీర్ణం 126 .07 గుంటల భూమిని నవోదయ రెసిడెన్షియల్ స్కూలు కొరకు కేటాయించ నైనదని తాసిల్దార్ అద్దంకి నరేష్ తెలిపారు. ఇటువంటి భూమి ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి, హెచ్చరిక బోర్డును పాతారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ సర్వేర్ నరేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం..

సంస్థాన్ నారాయణపురం. (జనం సాక్షి): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గంటిల పద్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకొని స్ఫూర్తి కళాశాల విద్యా సంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ 5000/- ఆర్థిక సహాయం అందజేత, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం చేతులమీదుగా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, చిలువేరు ముత్యాలు, ఉప్పల శ్రీను, ఎడ్ల సత్తయ్య, చిలువేరు శంకర్, సోమన బోయిన చంద్రశేఖర్, చిలువేరు వెంకులు, చిలువేలు శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.



### పట్టణంలో సేకరించిన తడి, పొడి చెత్తను

# నూతన డంపింగ్ యార్డ్ లోనే వేయాలి

◆ భద్రాచలం ఐటిడిఏ పిఓ బీ రాహుల్



**భద్రాచలం డిసెంబర్ 7 (జనంసాక్షి):**
భద్రాచలం పట్టణం లోని పలు వార్డులలో సేకరిస్తున్న తడి, పొడి చెత్తను వేరువేరుగా సేకరించి నూతనంగా నిర్మించిన డంపింగ్ యార్డు లోనే వేసే విధంగా గ్రామపంచాయతీ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ పిఓ, గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ బి. రాహుల్ అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని మనుబోతుల చెరువు దగ్గర కొత్తగా నిర్మించిన డంపింగ్ యార్డ్ ను ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే పేరు గాంచిన శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువై ఉన్న భద్రాచలానికి, ఇతర రాష్ట్రాల నుండే కాకుండా వివిధ జిల్లాల నుండి ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని, అటువంటి దేవస్థానం ఉన్న మన భద్రాచలం ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత పంచాయతీ అధికారులపై ఉందన్నారు. ఎప్పటికప్పుడు చెత్తని సేకరించి ఎక్కడపడితే అక్కడ పడేయకుండా డంపింగ్ యార్డులోనే వేసే విధంగా చూడాలని, పంచాయతీ కార్మికుల సేకరిస్తున్న చెత్తను అధికారులు పర్యవేక్షిస్తుండాలన్నారు. వార్డులలోని డ్రైనేజీలలోని పూడికను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. అలాగే డంపింగ్ యార్డ్ కు తరలించిన పొడి చెత్త రీసైక్లింగ్ చేయాలని, తడి చెత్త ట్రఫర్ లో వేసి ఎండబెట్టి పౌడర్ చేసి వంట చెరుకు కోసం ఉపయోగించే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. గ్రామపంచాయతీ పరిధిలో తడి చెత్త ,పొడి చెత్త సేకరణ విషయంలో సిబ్బంది అలసత్వం వహించకుండా ప్రతిరోజు సేకరించే విధంగా సిబ్బంది ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన జాయింట్ కలెక్టర్..

జూలూరుపాడు డిసెంబర్ 7 జనంసాక్షి
జూలూరుపాడు మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, కాకర్ల గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ డి వేణుగోపాల్ శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని పరిశీలించారు.వాతావరణం అనుకూలంగా లేనందున రైతులు వీలైనంత తొందరగా ధాన్యం కోతలను పూర్తిచేసి, ఆరబెట్టి విక్రయించాలన్నారు. అదేవిధంగా 17% ధాన్యం తేమ ఉండే విధంగా జాగ్రత్తలు పాటించాలని రైతులకు సూచించారు.అనంతరం ఆయన ప్యాడి క్లీనర్ ద్వారా ధాన్యాన్ని శుభ్రపరుస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. 17 శాతం వచ్చిన ధాన్యాన్ని శుభ్రపరిచి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు తాసిల్దార్ స్వాతి బిందు, ఆర్ ఐ తిరుపతిరావు, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ చీమలపాటి భిక్షం, సెక్రటరీ ఎన్వీ రమణారెడ్డి, స్టాఫ్ అసిస్టెంట్ సాయి, సబ్ స్టాఫ్ సునీత, రైతులు పాల్గొన్నారు..

## సంక్రాంతి నాటికి మద్దులపల్లి మార్కెట్ నిర్మాణం పూర్తి

మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాధబాబు..
పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ దయాకర్ రెడ్డి తో కలిసి పనుల పరిశీలన



ఖమ్మం రూరల్, డిసెంబర్ 07 (జనంసాక్షి)
సంక్రాంతి నాటికి మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ నిర్మాణం పూర్తవుతుందని ఆ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథబాబు పేర్కొన్నారు. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి శనివారం మార్కెట్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి ఆదేశాలతో పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. అత్యాధునిక హంగులతో నాణ్యత ప్రమాణాలతో మార్కెట్ అందుబాటులోకి రానుందని పేర్కొన్నారు. మార్కెట్ శాఖ, ఇంజనీరింగ్ అధికారులు నిర్మాణ పనులపై పూర్తి దృష్టిసారించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల అధ్యక్షుడు కల్లెం వెంకట్ రెడ్డి, అంబటి సుబ్బారావు తదితరులు ఉన్నారు.



## కేజీబీవీ పాఠశాలల సందర్శించిన తాసిల్దార్..

జూలూరుపాడు డిసెంబర్ 7 జనంసాక్షి
జూలూరుపాడు మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను తాసిల్దార్ స్వాతి బిందు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలోని స్టోర్ రూమ్, వంటశాలను, టాయిలెట్లను పరిశీలించారు. స్టోర్ రూమ్ను ఎప్పటికప్పుడు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పరిశీలిస్తూ శుభ్రంగా ఉంచుకోవాలని అదే విధంగా టాయిలెట్లను సైతం ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని సూచించారు. వంటశాలను సైతం శుభ్రంగా ఉంచుకోవాలని విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ భోజనం అందించాలన్నారు.తరగతి గదులను సందర్శించిన తాసిల్దార్ విద్యార్థులతో ముచ్చటించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా, పాటలను సరిగా బోధిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ తిరుపతిరావు, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

### పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారాని

# చలో హైదరాబాద్

పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయండి



ఇల్లందు డిసెంబర్ 7 (జనంసాక్షి):
ఇల్లందు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స యూనియన్, రి.నం.96 టియుసిఐ అనుబంధం ముఖ్యుల సమావేశం పాయం వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు భూక్య లక్ష్మణ్ టియుసిఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి పాల్గొని మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వ గ్రాంట్ ద్వారా వేతనాలు ఇవ్వాలని మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని బాకీ ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని కార్మికులను పర్మినెంట్ చేయాలని పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఉన్న వేతనంపై 30% పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల డిసెంబర్ 13న చలో హైదరాబాద్ కు పంచాయతీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12, 650 గ్రామపంచాయతీలో సుమారు 50 వేల మంది కార్మికులు వివిధ కేటగిరిలో అతి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో పంచాయితీ కార్మికులు సుమారు 34 రోజులు సమ్మె చేస్తే కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది పంచాయతీ కార్మికుల సమస్యల్ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం గడుస్తున్న వారి సమస్యలను పరిష్కరించకపోవడం దారుణమని అన్నారు పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి సీతక్క కల్పించుకోని కార్మికుల సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు లేనిపక్షంలో పంచాయితీ కార్మికులు పెద్ద ఎత్తున పోరాటం చేస్తారని అన్నారు . కార్యక్రమంలో టియుసిఐ ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు, సపవట్, వెంకన్న, గోపి, కౌసల్య పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలు ప్రారంభం..

జూలూరుపాడు డిసెంబర్ 7 జనంసాక్షి
గ్రామపంచాయతీ స్థాయిలో సీఎం కప్ క్రీడా పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా పోటీలను జూలూరుపాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కరుణాకర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి జుంకీలాల్ లు ప్రారంభించారు. అథ్లెట్స్, కబడ్డీ,ఖో ఖో,వాలీబాల్ క్రీడలను నిర్వహించారు.ఈ క్రీడలు ఈరోజు రేపు జరగనున్నాయి. గ్రామపంచాయతీ స్థాయిలో ప్రతిభను కనబరిచిన క్రీడాకారులు ఈనెల 10,11,12 తేదీలలో జరుగు మండల స్థాయి క్రీడల్లో పాల్గొంటారని ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి తులసీరామ్, జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య, ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, రవికుమార్, శాంత కుమారి, పటేల్, పిడి సురేఖ



గ్రామపంచాయతీ సెక్రటరీలు క్రీడాకారులు పాల్గొన్నారు..



# డబల్ బెడ్ రూమ్ గృహాల కేటాయింపు ప్రక్రియలో పారదర్శకత పాటించాలి..

**అర్హులు కాకుండా అనర్హుల కొరకు పాకులాట ఎందుకో.. భద్రాచలం ఆదివాసి సంఘాల ఐక్యవేదిక(జేఏసీ)..**





**భద్రాచలం డిసెంబర్ 7 (జనంసాక్షి):** భద్రాచలం పట్టణంలోని నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు ప్రక్రియలో రెవెన్యూ అధికారులు ఏజెన్సీ ప్రాంత నిబంధనలు, పారదర్శకత పాటించడం లేదని భద్రాచలం ఆదివాసి సంఘాల ఐక్యవేదిక నాయకులు మండిపడ్డారు. శనివారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ గతంలో లబ్ధిదారుల్ని ఎంపిక చేసి, వారికి ఇప్పటివరకు డబుల్ బెడ్ రూమ్ గృహాలు కేటాయించ లేదని, కానీ కరకట్ట నిర్మాణంలో నిర్వాసితులు అవుతున్న వారికి డబల్ బెడ్ రూమ్ లు గృహాలు కేటాయింపు పేరుతో, వారితోపాటు కొంతమంది అనర్హులను అక్రమంగా జాబితాలో చేర్చి గతంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు అన్యాయం చేసే విధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇందులో భాగంగానే ఈరోజు పీసా నిబంధనలకు విరుద్ధంగా భద్రాచలం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అనుమతి లేకుండా భద్రాచలం గ్రామపంచాయతీ ఈవో కి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రెవెన్యూ అధికారులు ఉదయం 8:00 గంటల సమయంలో హడావుడిగా గ్రామసభ నిర్వహించడంలో అంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. ఈ విషయంపై సంబంధిత ఉన్నతాధికారులకు, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారికి ఫిర్యాదు చేయనున్నట్లు జేఏసీ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఐక్యవేదిక నాయకులు పూనెం వీరభద్రం, పాయం రవివర్మ, ముర్ల రమేష్ దొర, జగ్గా పుల్లయ్య, కు%శీ%జా శ్రీను, కొమరం భద్రమ్మ, పూనేమ్ ప్రదీప్ కుమార్, నరసింహారావు, తదితరులు ఆదివాసీలు పాల్గొన్నారు.



## కళాబృందం ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవాలపై ప్రజలకు అవగాహన

**కల్లూరు డిసెంబర్ 07(జనంసాక్షి)**
జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం జిల్లా సమాచార ,పౌర సంబంధాల శాఖ వారి సౌజన్యంతో తెలంగాణ సాంస్కృతిక సారధి చాపలమడుగు కోటేశ్వరరావు కళాబృందం ఆధ్వర్యంలో కల్లూరు మండలంలోని కప్పల బంధం, చిన్నకోరుకొండి, చంద్రుపట్ల గ్రామాల్లో ప్రజాపాలన విజయోత్సవాలను మాట పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏడాది పాలనలో ఆరు గ్యారెంటీల పథకాల అమలు గురించి, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు ,ఆరోగ్యశ్రీ పథకం 5 లక్షల నుంచి పది లక్షల వరకు పెంచిన విధానం, రైతులకు క్వింటాకు ధాన్యానికి 500 రూపాయలు బోనస్ను ప్రకటించిన విధానమును గురించి వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి మాట పాటల రూపంలో ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథిచాపలమడుగు కోటేశ్వరరావు ,,టీం లీడర్ మునగాల వెంకటరత్నం, బీరెల్లి రమణ, మేడ ముత్తయ్య ,కొమ్ము రమేష్ , బాణోత్ రవి ఆయా గ్రామాల కార్యదర్శులు, ప్రజలు పాల్గొన్నారు.

## కల్లూరులో ఎరువుల దుకాణాలు తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి






కల్లూరు డిసెంబర్ 07(జనం సాక్షి) కల్లూరు మండలం లోని పలు ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి డి పుల్లయ్య స్థానిక వ్యవసాయ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టాక్ గోడౌన్లలో ఎరువులనిల్వలను స్టాక్ రిజిస్టార్ లను పరిశీలించారు. అదేవిదంగా పుల్లయ్య బంజార గ్రామంలో వరి కోత అనంతరం పలువురు రైతులు వరి కొయ్యలను తగలపెట్టటం చూసి పొలాలను సందర్శించి రైతులతో వరి కొయ్యలను తగలపెట్టడం వలన కలుగు నష్టాలను వివరించారు. వరి కొయ్యలను తగలపెట్ట కుండా సింగిల్ సూపర్ పాస్ఫేట్ చల్లి కలియ దున్నడం వలన తొందరగా మాగి మంచి లాభాలు వస్తాయని, వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాదా బత్తుల రూప , పుల్లయ్య బంజార రైతులు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**భద్రాచలం ఐటిడిఏ పిఓ బి రాహుల్**

భద్రాచలం, డిసెంబర్ 7 (జనం సాక్షి):
విద్యుత్ షార్ట్ సర్క్యూ తో నివాస గృహము దగ్ధమై నిరాశ్రయులైన కూరం ప్రశాంత్ కుటుంబానికి ఐటీడీఏ ట్రైబల్ రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని ఐటిడిఏ పీ ఓ బి. రాహుల్ అన్నారు. శనివారం తన ఛాంబర్ లో దుమ్ముగూడెం మండలం, నారాయణపేట గ్రామంకు చెందిన కూరం ప్రశాంత్ తన కున్న కొద్దిపాటి పొలంలో వ్యవ సాయం, కూలి పనులు చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకునేవాడని, ఇటీవల వ్యవసాయం చేసుకోవడానికి పొలం పనులకు వెళ్ళగా అనుకోకుండా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా దగ్ధమై కుటుంబం అంతా నిలువ నీడ లేక నిరాశ్రయులైనరని ఆయన అన్నారు. తమ కుటుంబానికి, పిల్లలకు ఇల్లు కట్టుకోవడానికి తన వద్ద ఆర్థిక స్తోమత లేదని, తన కుటుంబాన్ని ఆదుకోవాలని అర్జీ పెట్టుకోగా, ఐటీడీఏ ట్రైబల్ రిలీఫ్ ఫండ్ నుండి రూ.25వేలు ప్రశాంత్ కు అందించి వసతి ఏర్పాటు చేసుకోవాలని పిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడి అగ్రికల్చర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కళ్యాణ మహోత్సవం







కల్లూరు డిసెంబర్ 07(జనంసాక్షి)
కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ శివారు పెద్ద చెరువు కట్టమీద శ్రీ శివాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి దేవతా మూర్తుల కళ్యాణ మహోత్సవం శనివారం రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి ఆలయ ధర్మకర్త మంచాల రత్నం, భారతీ దంపతుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛరణ లతో సాంప్రదాయ బద్దంగా అంగరంగ వైభవంగా జరిగింది. స్వస్తిశ్రీ చాంద్ర మానేన శ్రీ క్రోధి నామ సంవత్సరం మార్గ శిర శుద్ధ షష్టి పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో ఇటీవల నూతనంగా నిర్మిం చిన శ్రీ వల్లి దేవసేన సుబ్రమణ్య స్వామి ఆలయంలో మూలమూర్తులకు అర్చకులు రాజీవ్ పాండే, ఎలమంచిలి సత్య శివ కుమార్ ( హైటెక్ పూజారి) ఆధ్వర్యంలో, పంచామృతాభిషేకం, పూలాభిషేకం , చందనాభిషేకం,అష్టోత్తర శతనామావళి వంటి ప్రత్యేక పూజలను నిర్వహించారు. శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి ఉత్సవమూర్తుల పంచలోహ విగ్రహాలను ఆలయ అర్చకులు హైటెక్ పూజారి , ఆలయ నిర్వాహక కమిటీ ఆధ్వర్యంలో వేద పండితులు ఉత్సవమూర్తులను పట్టు వస్త్రములు , పూలమాలలు, ఆభరణములు, సుగంధ ద్రవ్యములతో సుందరంగా అలం కరించి, ధూప దీపములతో సాంప్రదాయ బద్ధంగా మేళ తాళాలతో అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా జరిపించారు. కళ్యాణం మహో త్సవాన్ని తిలకించేందుకు వంద లాదిమంది భక్తులు ఆలయానికి తరలి వచ్చారు. కళ్యాణం అనంతరం భక్తులు ఆలయంలో శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి మూలమూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీక రించారు. ఈ సంద ర్భంగా దాతలు భక్తు లు అందించిన విరాళా లతో వందలాది మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు..ఈ కార్యక్రమంలో వాసాల శ్రీనివాస్ శ్రీ స్వాతి , మోటమర్రి వేణు గోపాలరావు సునీత , రాచపల్లి దీప్తి రాణి ,దేవేందర్ , నరహరిశెట్టి మురళి అమిత ప్రియదర్శిని,దంపతులు, శ్రీ హద్య, శ్రీ నికిత్ షణ్ముఖ్, సిద్ధం శెట్టి మధు పద్మజ దంపతులు, లక్కినేని రమేష్ పద్మజ, గురు విందల అప్పలనాయుడు శ్రీదేవి ముప్పిడి వంశీధర్ రజిని ఎన్ గురునాధరావు నాగలక్ష్మి మోటమర్రి శ్రీనివాసరావు శకుం తల ఎం గురునాథం కవిత దంపతులు, శ్రీ శివాంజనేయ స్వామి ఆలయ నిర్వా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, లక్కినేని నరసింహారావు, వలసాల సూర్య నారాయణ బొల్లం రామారావు, మందపాటి మాధవరెడ్డి, పుచ్చకాయల సత్తిరెడ్డి, వలసా లమోహన్ రావు, నరేంద్రబాబు , లక్కినేని రామకృష్ణ, పొట్రు కృష్ణయ్య, , బయ్యారపు నరేందర్ , వ్యవసాయ విస్తరణ అధికారి కోసూరి వెంకటరమణ దంపతులు, సం తాన వేణుగోపాల స్వామి ఆలయం మాజీ చైర్మన్ గుర్రం వెంకటేశ్వరరావు దంపతులు , బొల్లం శంకర్ రాధా దంపతులు,వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోడులో ఉద్రిక్తలకు స్వస్తి ఫలకాలి

**ఐటీడీఏ లేక అందని సంక్షేమ పథకాలు - గిరిజన సంఘం**



**కారేపల్లి, డిసెంబర్ 07 (జనంసాక్షి) :**
ఏజన్సీలో పోడు ఉద్రిక్తలకు ప్రభుత్వం ఫలికేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు. శనివారం కారేపల్లిలో గిరిజన సంఘం జిల్లా కమిటీ సమావేశం ఆ సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో దుగ్గి కృష్ణ మాట్లాడుతూ పోడు సమస్య ఇంకా పరిష్కారం కాలేదన్నారు. గిరిజనులతో పాటు గిరిజనేతర పేదల సాగులో ఉన్న పోడుపై తాత్సర్యం లేకుండా పేదలకు హక్కులు కల్పించాలన్నారు. హక్కు పత్రాలు ఉన్న పోడులో బోర్ల నిర్మాణం, విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. ఖమ్మం జిల్లాలో ఐటీడీఏ లేక సంక్షేమ పథకాలకు గిరిజనులు దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం జిల్లాల పునర్విభజన సమయంలో ఖమ్మం జిల్లాలో ప్రత్యేక ఐటీడీఏ ఏర్పాటు చేస్తానని హామి ఇచ్చి విస్మరించిందన్నారు. గిరిజనుల అభివృద్ధికి పాలకులలో చిత్తశుద్ధి లోపించిందని విమర్శించారు. జిల్లాలోని ఏజన్సీ మండలాలలో ప్రభుత్వ డిగ్రీ, సాంకేతిక విద్యా కళాశాలలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖలో ఖాళీలు భర్తీ చేయాలని, గిరిజన విద్యాలయాల్లో వసతుల కల్పనలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదన్నారు. గిరిజన సమస్యలను వెలికి తీసి పరిష్కారానికి పోరాటాలు చేయనున్నట్లు తెలిపారు. ఈసమావేశంలో గిరిజన సంఘం నాయకులు కరపటి సీతారాములు, బండ్ల జోగయ్య, చరప వీరస్వామి, మల్లయ్య, సూరబాక ధనమ్మ, గంగరాజు, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# చౌకదుకాణాలను బలోపేతం చేయాలి

**ఐద్వా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ**



కారేపల్లి, డిసెంబర్ 07 (జనంసాక్షి) :
పేదలకు ఆహార భద్రత కల్పించే చౌకదుకాణాలను బలోపేతం చేయాలని ఐద్వా మండల కార్యదర్శి కొండెబోయిన ఉమావతి డిమండ్ చేశారు. శనివారం చౌకదుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని కోరుతూ ఐద్వా ఆధ్వర్యంలో కారేపల్లి మండలంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా ఉమావతి మాట్లాడుతూ చౌకదుకాణాలు కేవలం బియ్యం పంపిణికే పరిమితం అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్‌లో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పేదలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిత్యావసర వస్తువుల బ్లాక్ మార్కెటింగ్‌కు నివారించటానికి, అధిక ధరల నుండి పేదలను రక్షించటానికి రేషన్ షాపుల ద్వారా కేరళ తరహాలో సన్న బియ్యంతో పాటు 14 రకాల వస్తువులను అందజేయాలన్నారు. తెల్లరేషన్ కార్డులు లేక పేదలు ఇబ్బందులు పడుతున్నారని, 10 ఏండ్లుగా రేషన్ కార్డులేక అనేక కుటుంబాలు అవస్థలు పడుతున్నారన్నారు. వెంటనే రేషన్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. నిత్యం చౌకదుకాణాలపై నిఘా ఏర్పాటు చేయటం ద్వారా ప్రజాపంపిణి వ్యవస్థ పటిష్టపడుతుంద న్నారు. ప్రజాపంపిణి వ్యవస్థపై సంతకాల సేకరించి జిల్లా కలెక్టర్‌కు అందజేయున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో మేకల మౌనిక, బానోత్ శారద, పచ్చిపాల గురులక్ష్మి, ఇదిగాని శారద, కే.రమ్య, వెంకటమ, లలిత, పద్మ, రాంబాయి, రాణి, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన పాఠశాలలో సందర్శించిన డీడీ

కారేపల్లి, డిసెంబర్07(జనంసాక్షి) :
కారేపల్లి మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని పాఠశాలలను డిప్యూటీ డైరక్టర్ విజయలక్ష్మి శనివారం సందర్శించారు. లావుడ్యాతండా గిరిజన ప్రాథమిక పాఠశాలకు సందర్శించిన డీడీ విద్యార్థుల ప్రగతిని పరీక్షించారు. పాఠ్యాంశాలను చదివించటం చతుర్విధ పక్రియలో విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. తరగతిలో వెనకబడి విద్యార్థులకు ఐటీడీఏ ఆధ్వర్యంలో రుపొందించిన ఉద్దీపకము పుస్తకాలను, అంగ్లం, గణితంలో ప్రత్యేకమైన పుస్తకాలు విద్యార్థులకు పంపిణి పై ఆరా తీశారు. ఐటీడీఐ ద్వారా అందిస్తున్న ఈ పుస్తకాలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని డీడీ తెలిపారు. డీడీ వెంట ఎస్సీఆర్పీ బాల, హెచ్ఎం కేలోత్ రాములు ఉన్నారు.

# వెంకీట్యాతండాలో ఘనంగా అయ్యప్పల ఇరుముడి



కారేపల్లి, డిసెంబర్07(జనంసాక్షి) :
కారేపల్లి మండలం వెంకిట్యాతండాలో శనివారం అయ్యప్ప మాలధారుల మహా ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గురుస్వాములు బానోతు బాలు నాయక్, సంక సాంబ ల ఆధ్వర్యంలో మండల దీక్షా 41 రోజుల పాటు నిత్య పూజలు చేసిన మాలదారులకు ఇరుముడి కట్టు వేడకను జరిపారు. అయ్యప్పమాలదారులు ఇరుముడితో శబరిమలై బయలుదేరారు. ఇరుముడి వేడుకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈసందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



# పాల్వంచలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే జలగం వెంకట్రావు

**ముఖ్యఅనుచరుల కుటుంబాలను పరామర్శించిన జలగం**

పాల్వంచ, డిసెంబర్ 07 (జనంసాక్షి) : కొత్తగూడెం మాజీ శాసన సభ్యులు జలగం వెంకట్రావు పాల్వంచలో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా పాల్వంచలో వివిధ కారణాల చేత మరణించిన జలగం ముఖ్య అనుచరులు తెలంగాణ ఉద్యమకారులు అయిన ముద్దంగుల శ్రీనివాస్, పొదిలి సూరిబాబు, ఎడెల్లి శ్రీనివాస్, సయ్యద్ జకీఉల్లాహ్ ల కుటుంబాలను మరియు పర్యటన మార్గంలో అనుకోకుండా కనిపించిన తన అనుచరుడు ఆరిఫ్‌లను పరామర్శించారు. వారి మరణం తనకు తీరని లోటని, అన్ని సందర్భాల్లో వెన్నుదన్నుగా ఉన్న ఉద్యమకారు లైనటువంటి తన అనుచరులను కోల్పోవడం చాలా బాధాకరమని వారి కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటానని ఏ అవసరమున్న తనను సంప్రదించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జలగం ముఖ్య అనుచరులు టి.యు.ఎఫ్. యువజన విభాగం రాష్ట్ర కన్వీనర్ మసూద్, టియుఎఫ్ జిల్లా అధ్యక్షులు మంజూర్ అలి, స్వేరో జిల్లా అధ్యక్షులు కేసరి రవీందర్, టియుఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇజ్జగాని రవి గౌడ్, శ్రీపాద సత్యనారాయణ, చెన్నమల్లు, బొల్లం భాస్కర్, సయ్యద్ యాకూబ్ అలి, సూరత్ మురళి, సయ్యద్ సమీ, అప్పలనాయుడు, గుగులోత్ దుర్గాప్రసాద్, కల్లోజి నాగరాజు, సురేష్ నాయక్, మురళీకృష్ణ, మౌలాలి, రాజ్ కుమార్, కొండపల్లి సీతారామయ్య, హసీబ్, సంపత్ కుమార్, బిల్లా సృజిత్, వీరభద్రం, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏనుగు లక్ష్మమ్మకు నివాళులు..

చిట్యాల డిసెంబర్ 07(జనం సాక్షి)
రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రైవేటు సెక్రటరీ, ప్రముఖ సాహితి వేత్త చిట్యాల పట్టణానికి చెందిన ఏనుగు నర్సింహ్మారెడ్డి తల్లి లక్ష్మమ్మ(90) ఆనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందింది. దీంతో శనివారం ఆమె మృతదేహాన్ని రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డైయిరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి , సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహ్మారెడ్డి, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి , చిట్యాల మున్సిపాలిటి చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకటరెడ్డి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్. అవిశెట్టి శంకరయ్యలు వేర్వేరుగా సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏనుగు నర్సింహ్మారెడ్డిని పలువురు పరామర్శించి, తమ సానుభూతిని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో చిట్యాల పట్టణ సిపిఎం పార్టీ కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి మండల నాయకులు ఐతరాజు యాదయ్య, అక్కినపల్లి నాగయ్య ,చొప్పరి మల్లేశం పాల్గొన్నారు.

# నేతాజీ యువజన సంఘం సేవలు ఆదర్శనీయం



పాల్వంచ, డిసెంబర్ 07 (జనంసాక్షి) :
నేతాజీ యువజన సంఘం సేవలు ఆదర్శనీయమని పాల్వంచ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు పేర్కొన్నారు. నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు అహ్మద్ ఆధ్వర్యంలో పాల్వంచలోని పెద్దమ్మతల్లి గుడి, బస్టాండ్ సెంటర్, సీకాలనీ గేటు తదితర ప్రాంతాల్లోని నిరాశ్రయులకు రంగారావు చేతుల మీదుగా రగ్గులు బ్రెడ్స్ వాటర్ బాటిల్స్ మరియు ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవగా భావించి నిరాశ్రయులు అభాగ్యులకు నేతాజీ యువజన సంఘం అందిస్తున్న సేవలను ఆదర్శంగా తీసుకొని నేను యువత సేవాభావం అలవర్చుకోవాలని వారి సేవల పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం చలికాలంలో ఫుట్‌పాత్‌లపై ఉండే నిరాశ్రయులకు రగ్గులను పంపిణీ చేయడం గొప్ప విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం, జనతా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అహ్మద్, పాల్వంచ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల కొండలరావు, డాక్టర్ నామా బుచ్చయ్య, సీనియర్ పాత్రికేయులు జైనుల బుద్దీన్, అబ్బురామ్, జై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సయ్యద్ రషీద్, కాంగ్రెస్ నాయకులు సోమిశెట్టి భార్గవ్ సాయి, జనతా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి ఏవి రాఘవ, సయ్యద్ అక్బర్, అబ్దుల్ రజాక్, కుమార్, రాజు, విజయ్, ఆసిఫ్, శ్రీరాము తదితరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన కొర్ర రాంసింగ్ నాయక్..







### విద్యార్థి దశ నుండే నాయకత్వ లక్షణాలు

### భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలన్న అభిమానులు



దేవరకొండ,డిసెంబర్ 07 (జనం సాక్షి) దేవరకొండ నియోజకవర్గంలోని విద్యార్థి ఉద్యమ కారుడు కొర్ర రామ్ సింగ్ నాయక్ గత 2 నెలలుగా ఆన్లైన్ లో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలో 5700 ఓట్లతోగెలిచిజిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. గతంలో విద్యార్థి సంఘంలో చురుకైన పాత్ర పోషించిన రాంసింగ్ సామాన్య స్థాయి కార్యకర్త నుండి ఎన్ ఎస్ యు ఐ లో జాతీయ స్థాయికి ఎదిగి నేడు యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎదిగారు. తరువాత యువజన కాంగ్రెస్ లోను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా పనిచేసారు. గతంలో ప్రతిపక్ష పార్టీలో ఉన్నప్పుడు బీఆర్ఎస్ పార్టీపై అనేక ఉద్యమాలు చేశారు. యూవజన కాంగ్రెస్ జాతీయ స్థాయిలో నిర్వహించిన కార్యక్రమం లో ఢిల్లీలో అనేక కార్యక్రమంలో పాల్గొన్నారు .మిర్యాలగూడ, దేవరకొండ, మక్తల్, నారాయణా పేట, సత్తుపల్లి, మునుగోడు, నియోజకవర్గాలకు ఇంచార్జి గా పనిచేసారు. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికలో నల్గొండ పార్లమెంట్ ఇంచార్జి గా పనిచేసారు. మొదటి నుంచి దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ కి ప్రియ శిష్యుడిగా,అత్యంత నమ్మకస్థుడిగా పేరును సంపాదించారు.అయితే మొన్న జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా పోటీచేసి 5700 ఓట్లతో ద్వితీయ స్థానంలో నిలిచారు. కాగా రాంసింగ్ నాయక్ సతిమతి మొన్నటి వరకు మైనంపల్లి ఎంపీటీసీ గా కొనసాగారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యేలు బాలునాయక్, జయవీర్ రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి,డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గిరిజన కమ్యూనిటీకి చెందిన కొర్ర రాంసింగ్ భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలని ఆయన అభిమానులు కోరుకుంటున్నారు.



## జిల్లాకు నవోదయ పాఠశాల మంజూరు పై బిజెపి పార్టీ శ్రేణుల హర్షం..

### నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం...

తుంగతుర్తి డిసెంబర్ 7 (జనం సాక్షి)

తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం 7 నవోదయ పాఠశాలలు మంజూరు చేయడం పట్ల శనివారం మండల కేంద్రంలో బిజెపి పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెపాక సాయిబాబా మాట్లాడుతూ గత30 సంవత్సరాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో గత కేంద్ర ప్రభుత్వాలు ఒక్క నవోదయ పాఠశాల మంజూరు చేయనప్పటికీ నరేంద్ర మోడీ చొరవ తీసుకొని కేంద్రీయ నవోదయ పాఠశాలల్ని తెలంగాణలో నెలకొల్పడం సంతోషదాయకమని అన్నారు. జిల్లాకు మంజూరు అయినటువంటి నవోదయ పాఠశాలను వెనుకబడినటువంటి తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రానికి మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాజుల మహేందర్, మాజీ ఎంపీటీసీ ఉప్పుల లింగయ్య, మాజీ సర్పంచ్ అంబటి రమేష్ , రఫీక్, ఎల్లబోయిన బిక్షం, కత్తుల నరేష్, నాగరాజు, సాయికృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్న పాశం గోపాల్ రెడ్డి..



గుర్రంపోడు మండలండిసెంబర్ 7 జనంసాక్షి :

గుర్రంపోడు మండలం ఊట్లపల్లి గ్రామానికి చెందిన మల్లోజు నాగార్జునా చారి అయ్యప్ప మాల ధారణ చేసి మండల దీక్ష పూర్తి చేసుకొని శబరి యాత్రకు బయలుదేరుతున్న సందర్భంగా శనివారం హైదరాబాదులోని శివాలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి పాల్గొని అయ్యప్ప పాద నమస్కారం చేశారు.ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి దైవచింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని,అందరూ వారికున్న సమయంలో కొంత సమయాన్ని దైవారాధనకు ఉపయోగించాలని, అయ్యప్ప స్వాములు వారి శబరిమల యాత్ర చేసి హరిహర పుత్ర అయ్యప్ప స్వామిని దర్శించుకొని వారి యాత్రను విజయవంతంగా ముగించుకొని రావాలని పేర్కొన్నారు.

## అక్రిడేషన్ల జారి ప్రక్రియ వెంటనే చేపట్టాలి



గరిడేపల్లి, డిసెంబర్ 7 (జనం సాక్షి):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రిడేషన్ల జారీ ప్రక్రియలు వెంటనే చేపట్టాలని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కడారు వెంకటేశ్వర్లు కోరారు. శనివారం మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాల గడువు ముగియగానే చేపట్టాల్సిన అక్రిడేషన్ల జారీ ప్రక్రియను ఎందుకు జాప్యం చేస్తున్నారో తెలపాలని కోరారు. వెంటనే ప్రెస్ అకాడమీ చైర్మన్ స్పందించి అక్రిడేషన్ల జారీ ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలని కోరారు. రెండు సంవత్సరాల గడువు ముగియగానే చేపట్టాల్సిన అక్రిడేషన్ల జారీ ప్రక్రియ ఎందుకు జాప్యం చేస్తున్నారో తెలపాలని కోరారు. మీడియా రంగంలో ఎంతో అనుభవం కలిగిన ప్రెస్అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి స్పందించి అక్రిడేషన్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ప్రతి జర్నలిస్టుకు గౌరవ వేతనం హెల్త్ కార్డులు అదేవిధంగా సొంత ఇంటి కళను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ కుక్కడపు గురవయ్య, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సంద్ర శివ ,విజయ్, కుర్ర గోపి తదితరులు పాల్గొన్నారు.

## విస్తృతంగా తెలుగుదేశం పార్టీ ప్రమాద బీమా సభ్యత్వం



కొండమల్లేపల్లి, డిసెంబర్ 7 జనంసాక్షి :

దేవరకొండ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ వస్కుల కృష్ణయ్య ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమం జరుగుతున్నాయి.టీడీపీ జాతీయ అధ్యక్షుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో సభ్యత్వ నమోదును కొనసాగిస్తున్నమన్నారు.రూ.100 తో సభ్యత్వం పొందితే రెండేళ్ల పాటు రూ.5 లక్షల ప్రమాద భీమా పొందవచ్చని తెలిపారు. కార్యకర్తలకు పిల్లలు ఉంటే వారి విద్యాభ్యాసం పార్టీ చూసుకుంటుందన్నారు అనేక సంక్షేమ కార్యక్రమాలు పార్టీ కార్యకర్తల కోసం అమలు చేస్తున్నట్లు చెప్పారు.కార్యకర్తలు లేదా వారి కుటుంబ సభ్యులు ఉపాధినీ పొంది వారి కాళ్ళపై వాళ్లు నిలబడేలా పార్టీ ఎంపవర్మెంట్ విభాగం ద్వారా నైపుణ్య శిక్షణ ఇవ్వడంతో పాటు వారికి ఉద్యోగాలు ఇప్పించడం జరుగుతుందని చెప్పారు ప్రజలంతా పార్టీ సభ్యత్వం పొంది అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల మాజీ అధ్యక్షుడు గార్లపాటి శ్రీనివాస్, చందంపేట మండల మాజీ ప్రధాన కార్యదర్శి దొడ్డి శ్రీను, బొడ్డుపల్లి రామాచారి, టీఎన్ఎస్ఎఫ్ నల్గొండ పార్లమెంట్ మాజీ అధ్యక్షుడు వస్కుల రాజేష్, రంగయ్య, మధు, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లా ..? కాంగ్రెస్ తల్లా..?

### కాంగ్రెస్ తల్లిని తెలంగాణ తల్లి అంటే ఊకోం..

### చేతిలో బతుకమ్మ వడ్డానం లేకుండా విగ్రహం

### తెలంగాణ తల్లి విగ్రహ మార్పును సహించేది లేదు..

### తెలంగాణ ఉద్యమకారుడు..

### బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బచ్చు రామకృష్ణ



మర్రిగూడ, డిసెంబర్ 7,( జనంసాక్షి) తెలంగాణ తల్లా ..? కాంగ్రెస్ తల్లా..? కాంగ్రెస్ తల్లిని తెలంగాణ తల్లి అంటే ఊకోం..తెలంగాణ తల్లిని పేదరాలిగా చూపడమేనా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తెచ్చిన మార్పు అని తెలంగాణ ఉద్యమకారుడు.. బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు బచ్చు రామకృష్ణ ఎద్దేవా చేశారు. మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2006 నుంచి తెలంగాణ తల్లి విగ్రహాలను ఊరూరా ఏర్పాటు చేసుకున్నామన్నారు. ఆ తల్లికి నమస్కరించి తెలంగాణ పోరులో పాల్గొన్నామని గుర్తు చేశారు. కేవలం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గుర్తులను చెరిపివేయాలని చూస్తుందే తప్ప తెలంగాణ ఆస్తిత్వాన్ని పట్టించుకోవడంలేదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఉద్దేశపూర్వకంగానే కాంగ్రెస్ పార్టీ పెద్దల మెప్పు కోసం తెలంగాణ తల్లి విగ్రహాన్ని కాంగ్రెస్ తల్లి విగ్రహంగా మార్చేశాడని మండిపడ్డారు. రాష్ట్రంలోని గ్రామీణ ప్రజలు దేవత మూర్తుల విగ్రహాలను వజ్ర, వైడూర్యాలు, నగలు, మణిహారాలతో తీర్చిదిద్దుకుంటారని అన్నారు. అదే క్రమంలో తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు, జీవనశైలి ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. నాలుగేళ్ల తర్వాత రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ మరల అధికారంలోకి వస్తుందని అవమానానికి గురైన చోటే మళ్లీ తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిష్టించడం ఖాయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ రాజకీయాలు మానుకొని ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని హితవు పలికారు.

# పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టాలి..

## దేశ వ్యాప్తంగా కులగణన చేసి పంచాయతీ ఎన్నికలలో బి.సి.లకు 42% కేటాయించాలి

## బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో డిసెంబర్ 7 (జనం సాక్షి) :
పార్లమెంటులో బి.సి బిల్లు పెట్టాలని, దేశ వ్యాప్తంగా కులగణన చేసి పంచాయతీరాజ్ ఎన్నికలలో బి.సి లకు 42% కేటాయించాలని, దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపడతామని బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని రంగాలలో అభివృద్ధి చెందిన అగ్రకులాలకు ఒకే రోజులో బిల్లు పెట్టి ఆఘ-మేఘాల మీద 10 శాతం రిజర్వేషన్లు పెట్టారని ఆరోపించారు. బి.సి లకు చట్ట సభలలో రిజర్వేషన్లు పెట్టాలని 30 ఏళ్ళుగా పోరాడుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. దేశంలో బి.సి లను బిచ్చగాళ్ళను చేశారని రాజ్యాధికారంలో వాటా ఇవ్వకుండ గొర్రెలు, బర్రెలు, పందులు, పెన్షన్లు ఇచ్చి ఓట్లు వేయించుకొని బి.సిలను శాశ్వత బిచ్చగాళ్ళను చేస్తున్నారని విమర్శించారు.చివరకు కులగణన చేసి బీసీల జనాభా లెక్కించడానికి అగ్రకుల ప్రభుత్వాలకు మనసు రావడం లేదన్నారు. లెక్కలు తీస్తే రిజర్వేషన్లు పెంచవలసి వస్తుందని ప్రజలకు, కుక్కలకు, ఇతర జంతువులకు లెక్కలు ఉన్నవి కానీ బీసీలు ఎంతమంది ఉన్నారో లెక్కలు లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, వార్డు మెంబర్లలో బీసీ రిజర్వేషన్లను 20 శాతం నుంచి 42 శాతం కు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 50శాతం సీలింగ్ అని చెప్పి పెంచకుండా తప్పించుకోవడానికి వీలులేదన్నారు. ఇప్పటికే అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టి 50 శాతం సీలింగ్ పై పార్లమెంటు రాజ్యాంగ సవరణ చేసిందన్నారు. అగ్ర కులాలకు రిజర్వేషన్లు పెంచడానికి మూడు రోజులలో లోక్ సభ, రాజ్యసభలో రాజ్యాంగ సవరణ చేసి రాష్ట్రపతి సంతకం చేశారని 50 శాతం జనాభా గల బీద కులాలకు రాజ్యాంగ సవరణ చేయరా అని ప్రశ్నించారు. అవసరమైతే అన్ని పార్టీలు సహకరించడానికి సిద్ధంగా ఉన్నా యని పార్లమెంట్ రాజ్యాంగ సవరణ చేయాలని డిమాండ్ చేశారు. పార్లమెంటులో బి.సి. బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బీసీ లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లను రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బి.సి.ల జనాభా ప్రసాదం 27శాతం నుండి 56 శాతంకు పెంచాలని కోరారు. పంచాయతీరాజ్ సంస్థలో బి.సి. రిజర్వేషన్లను 22 శాతం నుంచి 50 శాతంకు పెంచాలి. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని కోరారు. బి.సి.ల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్‌ను తొలగించాలని, బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలన్నారు. బీసీల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలని, ఎస్సీ /ఎస్టీ అట్రా సిటీ యాక్ట్ మాదిరిగా బి.సి.లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి. యాక్టు తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘం జాతీయ సంఘం బీసీ కన్వీనర్ గుజ్జ కృష్ణ, పల్లగొర్ల మోదీరాందేవ్, వేముల రామకృష్ణ, నందగోపాల్, ఉదయ్, జయంతి, రవి యాదవ్, పుట్టా వీరేష్, గుండెబోయిన సురేష్,వంశీ, జంగయ్య,బాలస్వామి,బాలయ్య పాల్గొన్నారు.




## గుర్రంపోడు మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల ముందస్తు అరెస్టు

గుర్రంపోడు డిసెంబర్ 7 (జనం సాక్షి) :
గుర్రంపోడు బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నాగులవంచ తిరుపతి రావు గారి ఆధ్వర్యంలో నేడు నల్గొండ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పర్యటనను అడ్డుకునేందుకు బయలుదేరిన గుర్రంపోడు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులను అడ్డుకొని ముందస్తు అరెస్టు చేసిన గుర్రంపూడ్ మండల పోలీసులు. ఈ సందర్భంగా తిరుపతి రావు గారు మాట్లాడుతూ. అరెస్టులతో ప్రతిపక్షాల గొంతు నొక్కలేరు పరిపాలన చేతకాక బిఆర్ఎస్ నాయకుల పై విమర్శలు తప్ప. సంవత్సర కాలంలో ప్రజలకు చేసినది ఏమీ లేదు... పోలీసులను అడ్డుపెట్టుకొని విపక్షాల గొంతు నొక్కుతున్నారు అని విమర్శించారు అరెస్టు అయిన వారిలో మండల సీనియర్ నాయకులు మేకల వెంకటరెడ్డి, కామల్ల రాములు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పామనగుండ్ల వెంకన్న గౌడ్, షేక్ సిరాజు, సోషల్ మీడియా అధ్యక్షులు మర్ల రమేష్, వెలుగు శంకర్, ఆవుల కృష్ణ,వనమాల మహేందర్, మేడి లింగయ్య, కొండ్రాపల్లీ గిరి,జెల్ల లింగయ్య, మామిడి గిరి,సాంబయ్య,తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో కోలపూడి యోహాన్ కి ఘన సన్మానం



హుజూర్ నగర్, డిసెంబర్ 7 (జనంసాక్షి):
పట్టణంలోని 14వ వార్డు తిలక్నగర్ అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షులు కోల్లపూడి యోహాన్ కి ఆ కాలనీ తిలక్నగర్ అంబేద్కర్ యువజన సంఘం తరపున శాలువాతో ఘన సన్మానం చేశారు. శనివారం ఈ సందర్భంగా తిలక్నగర్ అంబేద్కర్ సంఘ యువకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు, వర్ధంతి కార్యక్రమాలు ఎంతో ఘనముగా అందరినీ ఏకపరచి ఆ మహనీయుడు కార్యక్రమాలు చేస్తున్నందున ఐదు సంవత్సరాల క్రితం అంబేద్కర్ విగ్రహాన్ని అతి తక్కువ కాలంలోనే ఏర్పాటు చేయటానికి అందరి సహాయ సహకారాలతో ఏర్పాటు చేసినటువంటి యోహాన్ కి అందరూ కృతజ్ఞతలు తెలిపి అభినందించారు. యోహాన్ ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుడితొట్టి ఇర్మియ. మామిడి ఇమ్మానియేల్. కోల్లపూడి డేవిడ్. లచ్చుమల్ల నాగేశ్వరరావు. కోలపుడి కాంతయ్య. మామిడి కోటేశ్వరరావు. మామిడి ఇజ్రాయిల్. తిలక్నగర్ అంబేద్కర్ సంఘ యువకులు లచు మల్ల హరీష్. నూక తోటి ప్రమోద్. కోల్లపూడి ఇసాక్. కోలపూడి సతీష్. గోలి రాజ్. కోల్లపూడి కమలాకర్. లచ్చుమల్ల సైదులు. మామిడి సామెల్. కుడితొట్టి నిఖిల్. కోల్లపూడి విక్రమ్. కుడితెట్టి హరీష్. పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో మాజీ మంత్రి ఆర్డీఆర్ ప్యానెల్ ఘన విజయం




సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో మాజీ మంత్రి,కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇంఛార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి బలపరచిన ప్యానెల్ ఘన విజయం సాధించిందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బేగ్ జావేద్, పట్టణ అధ్యక్షుడు బొడ్డు సాయి అన్నారు.శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఎన్నికలు ఆగస్టు, సెప్టెంబరు నెలలో ఆన్ లైన్ లో నిర్వహించగా మాజీ మంత్రి ఆర్డీఆర్ ప్యానల్ కు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో ఓట్లు వేసి గెలిపించారని అన్నారు.అత్యధిక ఓట్లతో తమ ప్యానెల్ ఘన విజయం సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ చైర్మన్ చింతమల్ల రమేష్, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి నాగుల వాసు, సేవాదళ్ చీఫ్ ఆలేటి మాణిక్యం, కౌన్సిలర్ గండూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నల్లెడ మాధవ రెడ్డి,సూర్యాపేట మండల అధ్యక్షులుగా దంతాల నరేష్, చివ్వెంల మండల అధ్యక్షులుగా సమీర్, పెన్ పహాడ్ మండల అధ్యక్షులుగా భూక్యా శివనాయక్, ఆత్మకూర్(ఎస్) మండల అధ్యక్షులుగా మల్లెపాక అనిల్, జిల్లా కార్యదర్శులుగా చెరకు మణికంఠ, కోడి కుమార స్వామి,బాణాల పవన్, ఉపాధ్యక్షులుగా నారాయణ శ్రావ్య రెడ్డి , పట్టణ ఉపాధ్యక్షులుగా మీసాల దేవేందర్, జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎండి.అక్రం విజయం సాధించారు.

## సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు చేరే విధంగా కళాపదర్శనలు

సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి): రాష్ట్రంలోని ప్రతి ఇంటికి ప్రజా పాలన పథకాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీమ్ లీడర్ వేముల శ్రవణ్ అన్నారు.రాష్ట్ర ప్రభుత్వపు ఏడాది పాలన పురస్కరించుకొని జిల్లా కలెక్టర్, సమాచార పౌర సంబంధాల అధికారి ఆదేశాల ప్రకారం జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపాలిటీ వార్డులలో కళా జాత ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శనివారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కాసింపేట,దురాజ్ పల్లి, దాసాయిగూడెంలో కళాపదర్శనలు నిర్వహించారు.రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్య అందిస్తున్నట్లు తెలిపారు.యువత కోసం ఉపాధి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు ఈ పథకాలు సద్వినియోగం చేసుకొనిఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట బిక్షపతి, ఉపాధ్యక్షులు పల్లెల రాము,పల్లెల లక్ష్మణ్, ఒంటెపాక ప్రియాంక, నెమ్మాది స్రవంతి, మేడి ప్రియదర్శిని, మేడి ఇంద్రజ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా మూలాలపై దృష్టి సారిస్తున్న ఎక్సైజ్ శాఖ

**ఎక్సైజ్ శాఖ విస్తృత దాడులు - గుడుంబా తయారు చేస్తే చర్యలు**

**దేవరకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్ హెచ్ ఓ ఎస్.శ్రీనివాస్**



దేవరకొండ,డిసెంబర్07(జనం సాక్షి)
కొండమల్లేపల్లి మండలంలోని కేశ్య తండా,మేగ్గ తండా, కొండమల్లేపల్లి లో దేవరకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సిబ్బంది సిబ్బంది ఆకస్మిక దాడులు నిర్వహించారు.%ఎ%ఈ దాడుల్లో 14 లీటర్ల సారాయి, 252 కిలోల నల్ల బెల్లం, 40 కిలోల పటికను, స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడులలో నలుగురు నిందితులను అదుపులో తీసుకున్నట్లు తెలిపారు.అక్రమంగా నల్ల బెల్లం పట్టిక, గుడుంబా తయారు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎవరైనా అక్రమంగా వ్యాపారం చేస్తే,గుడుంబా తయారి, అమ్మకాల గురించి ఎటువంటి సమాచారం ఉన్న వెంటనే పోలీస్ వారికి తెలియచేయాలన్నారు.